# చెముడు గుంట గ్రామంలో పశుగ్రాస వారోత్సవాలు

**వెంకటాచలం, (పెన్ పవర్) జూలై 9**

వెంకటాచలం మండలం చెముడు గుంట గ్రామం నందు బుధవారం పశు వైద్యాధికారిణి డా. డి. సుజని రైతులతో పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా సమావేశం అయ్యారు. ఈ సమావేశం నందు రైతులతో పశు గ్రాసము యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. అదేవిధంగా ప్రతి సంవత్సరం జూలై 7వ తేదీ నుండి 14 తేదీ వరకు పశుగ్రాస వారోత్సవాలు జరుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాడి రైతులకు వివిధ రకాల పశుగ్రాసాలు, వాటి యొక్క ప్రాముఖ్యత, వాటిని ఏ విధంగా పశువులకు వాడుకోవాలి అనే అంశాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. పాడికి ఆధారం పచ్చిమేత, కావున ప్రతి ఒక్క రైతు పశువులకు పచ్చి మేత అందించి తద్వారా పాలు దిగుబడి చేసుకోవాలన్నారు. వాటితో ఆదాయం పెరగాలని రైతులకు సలహా



ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం నందు చెముడు గుంట సహాయకురాలు సౌభాగ్యారాణి, మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

## బంగారుపాళ్యంలో జగన్మోహన్ రెడ్డి

# పోలీసు ఆంక్షల ఉల్లంఘన

**అనుమతి లేకుండా రెండు గంటలపాటు రోడ్డుషో**

**భారీగా చెక్ పోస్టులను ఏర్పాటు చేసిన పోలీసులు**

**పోలీసులను తోసుకొని యార్డుల్లోకి వచ్చిన కార్యకర్తలు**

**పోలీసులకు,వైసీపీ కార్యకర్తలకు మధ్య వాగ్వివాదాలు**









**చిత్తూరు పెన్ పవర్ జులై 09**

చిత్తూరుజిల్లా, బంగారుపాళ్యంలో మామిడి రైతులను పరామర్శించడానికి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఈ సందర్భంగా తమ బలప్రదర్శన చూపారు. జిల్లా పోలీసుల ఆంక్షలును లెక్కచేయకుండా వేలాదిమంది ప్రజలు తరలివచ్చారు. పోలీసులు రోడ్లను దిగ్బంధనం చేశారు. సుమారుగా 25 చోట్ల చెక్ పోస్టులను ఏర్పాటు చేసి,వాహనాలు రాకుండా అడ్డుకున్నారు. అయితే అడ్డదారుల్లో కాలినడకన కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. పోలీసుల ఆంక్షలను అడుగడుగున ఉల్లంఘించారు. జగన్మోహన్ రెడ్డికి రోడ్డు షో నిర్వహించడానికి అనుమతి లేకున్నా, ఆయన రోడ్డు షో నిర్వహించారు. కార్యకర్తలకు, అభిమానులకు అభివాదం చేసుకుంటూ సుమారు మూడు గంటల పాటు రోడ్ షో జరిగింది.ఈ సందర్భంగా పోలీసులకు వైసీపీ నాయకులకు మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వివాదాలు జరిగాయి.ఈ సందర్భంగా జరిగిన గొడవలో చంద్రగిరికి చెందిన ఒక యువ నాయకునికి తలకు గాయమైంది. కొంతమంది వైసీపీ నాయకులు ఒక ప్రముఖ దినపత్రిక ఫోటోగ్రాఫర్ పైన దాడి చేసి గాయపరిచారు.కెమెరా లాక్కొని ఫోటోలను డిలీట్ చేశారు. జగన్మోహన్ రెడ్డి పర్యటనకు పోలీసులు హెలిపాడ్ లో 30 మందికి,మార్కెట్ యార్డులో 500 మందికి మాత్రమే అనుమతి మంజూరు చేశారు. అయితే వైసిపి నాయకులు జగన్మోహన్ రెడ్డి పర్యటన కారణంగా జిల్లా వ్యాప్తంగా జనసమీకరణ చేశారు. సుమారుగా 20 నుంచి 25 వేల మందిని సమీకరించడానికి ప్రయత్నాలు జరిగాయి.అన్ని నియోజకవర్గాల్లోని మండలాల వారీగా, గ్రామాల వారీగా వాహనాలను ఏర్పాటు చేసి వైసిపి నాయకులకు లక్ష్యాలను నిర్దేశించారు. ఈ మేరకు వివిధ వాహనాలలో బంగారుపాళ్యంకు తరలి రావడానికి వైసిపి నాయకులు సమాయత్తమయ్యారు. అయితే,మంగళవారం నుంచి పోలీసులు ఎక్కువమంది రాకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. పూతలపట్టు,చిత్తూరు, గంగాధర నెల్లూరు, పలమనేరు, పుంగనూరు నియోజకవర్గాలలోని వైసిపి నాయకులు 377 మందికి నోటీసులు జారీ చేశారు.వీరు కార్యకర్తలను సమీకరించి తీసుకొని రాకూడదని,అలా చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.అయినా వైసీపీ నాయకులు సుమారు 3500 ద్విచక్ర వాహనాలు,1,500 కార్ల ద్వారా జనాలను సమీకరించడానికి ప్రయత్నాలు చేశారు. జిల్లా ఎస్పీ మణికంఠ ఛందోల్ బంగారుపాళ్యం లోనే మకాం పెట్టి ఎక్కువ మంది ప్రజలు రాకుండా చర్యలు తీసుకున్నారు. పోలీసులు బంగారుపాళ్యంకు వచ్చే అన్ని రహదారులను దిగ్బంధం చేశారు.చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు.ఆధార్ కార్డు చూపించిన వారిని లోపలికి అనుమతించారు. అయితే పోలీసుల కనులు కప్పి అడ్డదారులలో భారీగా వైసీపీ కార్యకర్తలు బంగారుపాళ్యం చేరుకున్నారు.హెలిపాడ్ లో 30 మందికి అనుమతి అయితే సుమారుగా 500 మంది చేరుకున్నారు. మామిడికాయల యార్డుకు వెనుక వైపు ఉన్న ప్రహరీ గోడ దూకి చాలామంది కార్యకర్తలు లోనికి వచ్చారు.బయట ఉన్న కార్యకర్తలు కూడా పోలీసులను తోసుకుని ఒక్కసారిగా లోపలికి వచ్చారు.కార్యకర్తలను అదుపు చేయడం పోలీసులు కూడా సాధ్యం కాలేదు. జగన్మోహన్ రెడ్డి కాన్వాయ్ బయలుదేరిన కొంతసేపటికి చంద్రగిరికి చెందిన ఒక నాయకుని తలకు దెబ్బ తగిలిందని అక్కడికి చేరుకున్నాడు. అతనిని పరామర్శించడానికి జగన్మోహన్ రెడ్డి వాహనం నుండి దిగడానికి ప్రయత్నం చేశారు.అయితే పరిస్థితి అదుపు తప్పుతోందని జిల్లా ఎస్పీ మణికంఠ అడ్డుకున్నారు.దీంతో జిల్లా ఎస్పీకి జగన్ మధ్యలో తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. చివరకు జగన్మోహన్ రెడ్డి కిందికి దిగకుండా రోడ్ షో ను కొనసాగించారు. జగన్మోహన్ రెడ్డి రోడ్ షోలో అడుగడుగున ప్రజల నీరాజనాలు పలికారు.మామిడికాయలు చేతబట్టి స్వాగతం పలికారు.మహిళలు మంగళ హారతులు ఇచ్చారు.రోడ్డుకి ఇరువైపులా ప్రజలు నిలబడి చేతులు ఊపుతూ స్వాగతం పలికారు.మిద్దెల మీద, మేడల మీద నిలబడి జగన్ ను తిలకించారు. జగన్మోహన్ రెడ్డి కాన్వాయ్ చాలా మెల్లిగా కదిలింది.అనుకున్న సమయం కంటే రెండు గంటల ఆలస్యంగా మార్కెట్ యార్డుకు చేరుకున్నారు.అక్కడ కొంతమంది రైతులతో మాట్లాడి,మీడియాను ఉద్దేశించి ప్రసంగించారు. జగన్మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా పోలీసులకు వైసీపీ నాయకులకు అక్కడక్కడా గొడవలు, వాగ్వివాదాలు జరిగాయి.హెలిపాడ్ వద్ద జరిగిన తొక్కిసలాటలో మహిళలు, విజయానంద రెడ్డి కింద పడ్డారు.మాజీ మంత్రి పెద్దిరెడ్డి,విజయానంద రెడ్డి వాహనాలను లోనికి అనుమతించకపోవడంతో పోలీసులతో వాదానికి దిగారు. కొందరు కార్యకర్తలు కూడా పోలీసులు మీద చాలా దురుసుగా ప్రవర్తించారు.ఒక కార్యకర్త పోలీసులను ఉద్దేశించి రప్పా రప్పా నరుకుతామని హెచ్చరించారు. పోలీసులు ఎంత నియంత్రించినా భారీగా కార్యకర్తలు తరలివచ్చారు.తరలి వచ్చిన వారికి వైసిపి నాయకులు భోజనం, ఇతర ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా జరిగిన గొడవ కారణంగా వైసిపి కార్యకర్తకు తలకు గాయమైందని కొందరు చెబుతుండగా, పోలీసుల లాఠీ చార్జిలో గాయమైందని మరికొందరు అంటున్నారు. జగన్మోహన్ రెడ్డి కాన్వాయ్ ప్రారంభం అయిన తర్వాత నాలుగు ట్రాక్టర్లతో మామిడికాయలను రోడ్డు మీద పోశారు. వాటిని ట్రాక్టర్లతో తొక్కించారు. జగన్మోహన్ రెడ్డి కాన్వాయ్ కూడా అదే దారిలో రావడం విశేషం. జగన్మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా సమీప గ్రామాలలో కూడా పోలీసులు నిఘా పెట్టారు. డ్రోన్ల ద్వారా పర్యవేక్షించారు. అనుమతి లేకుండా బంగారుపాలెంలో ఏర్పాటు చేసిన కటౌట్లు, బ్యానర్లను రాత్రికి రాత్రి పోలీసులు తొలగించారు. పోలీసుల ప్రయత్నం కారణంగా బంగారుపాళ్యం కు రావాల్సిన స్థాయిలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు రాలేదు. వైసీపీ నాయకులు 25 వేల మందిని సమీకరించడానికి ప్రయత్నాలు చేశారు. అయితే బుధవారం ఐదు నుంచి ఏడు వేల మంది వరకు మాత్రమే ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు అంచనా. పోలీసులు చాయశక్తులా పరిస్థితులను అదుపు చేయడానికి, ప్రశాంతంగా కార్యక్రమం జరగడానికి చర్యలు తీసుకున్నారు.

ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు సభ్యుడు మిథున్ రెడ్డి,మాజీ మంత్రులు పెద్ద రెడ్డి రామచంద్రారెడ్డి, నారాయణస్వామి మాజీ ఎమ్మెల్యేలు లలిత కుమారి,సునీల్, వెంకటేగౌడ్, నియోజకవర్గ ఇన్చార్జులు విద్యానంద రెడ్డి,కృపాలక్ష్మి , రాజేష్,వైసీపీ నేత అనిషారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రశాంతంగా కార్యక్రమం ముగియడంతో పోలీసులు ఊపిరిపించకున్నారు. ఊహించని విధంగా రోడ్డుమీద నాలుగు ట్రాక్టర్ల మామిడి కాయలను పారబోయడం పోలీసులకు అంచనాలకు అందలేదు. ఈ విషయమై పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఊహించని విధంగా ట్రాక్టర్లను తీసుకుని వచ్చి రోడ్డుమీద మామిడికాయలను పారబోసి,వాటిని ట్రాక్టర్లతో తొక్కించారు. ఈ విషయమై పోలీసులు ట్రాక్టర్ల యజమానుల వివరాలను, మామిడికాయల యజమానుల వివరాలను సేకరిస్తున్నారు.వారి మీద పోలీసు కేసులు నమోదు చేసే అవకాశం మెండుగా ఉంది.

# మామిడి రైతుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది

## జిల్లా ఇంచార్జ్ మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**చిత్తూరు పెన్ పవర్ జులై 09**

మామిడి రైతుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని,ఈ సంవత్సరం దిగుబడి ఎక్కువగా ఉండటంతో రైతులకు ధర విషయంలో ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకున్నామని జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బుధవారం పేర్కొన్నారు.గత ఏడాది తోతాపురి మామిడి ఉత్పత్తి 2.5 లక్షల మెట్రిక టన్నులు మాత్రమే వచ్చిందిని,ఈ ఏడాదిలో ఏకంగా 6.5 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చిందని తెలిపారు.దిగుబడి ఎక్కువగా ఉండటం వలన రైతులకు ధర విషయంలో ఇబ్బంది కలుగకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మామిడి రైతులకు అండగా ఉంటూ మద్దతు ధర ప్రకటించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతున్నదన్నారు. తోతాపురి మామిడి కేజీ కి రూ.4 చొప్పున ప్రభుత్వం ఇస్తోందని, దీనికి తోడు రూ.8 తగ్గకుండా పల్ప్ ఫ్యాక్టరీలు,ట్రేడర్లు కొనుగోలు చేసేలా చూస్తున్నామన్నారు. మొత్తంగా మామిడి రైతులకు కనీసం కేజీకి రూ.12 రూపాయలు వచ్చేలా చర్యలు తీసుకున్నామన్నారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద కేంద్ర వాటాగా రూ.130 కోట్లు ఇవ్వాలని గత నెలలోనే కేంద్రానికి లేఖ రాశామని తెలిపారు.ఇప్పటి వరకూ చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో 3,08,261 మెట్రిక్ టన్నుల మేర మామిడిని ట్రేడర్లు,పల్ప్ ప్రాసెసింగ్ యూనిట్లు కొనుగోలు చేశాయని, చిత్తూరు జిల్లాలో అత్యధికంగా 1.65 లక్షల మెట్రిక్ టన్నులు, తిరుపతి జిల్లాలో 45 వేల మెట్రిక్ టన్నులు, అన్నమయ్యలో 16,400 మెట్రిక్ టన్నుల మేర మామిడి కొనుగోళ్లు జరిగాయన్నారు. ర్యాంపులు,మండీల ద్వారా మరో 81 వేల మెట్రిక్ టన్నుల మామిడి ఇతర రాష్ట్రాలకు విక్రయం జరిగిందన్నారు.ఇప్పటి వరకూ మొత్తం 50,922 మంది రైతుల నుంచి మామిడి కొనుగోళ్లు జరిగిందని, దీంతో పాటు కర్ణాటక,తమిళనాడు రాష్ట్రాల నుంచి వచ్చే తోతాపురి మామిడిని రాష్ట్రంలోకి రానియకుండా చూసి ఏపీలోని మామిడి రైతులు ఇబ్బందులను తొలగించేలా చర్యలు తీసుకున్నామన్నారు. పల్ప్ పరిశ్రమల యాజమాన్యాల ఇబ్బందులనూ ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుందని,మ్యాంగో పల్ప్ పై ఉన్న 12శాతం జీఎస్టీని 5శాతానికి తగ్గించాలని కేంద్రానికి ఇప్పటికే లేఖ రాశామని మంత్రి తెలిపారు.

## మానసిక,శారీకరక ఎదుగుదల లేని

# పిల్లలకు అత్యాధునిక వైద్యసదుపాయం

## ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్

**చిత్తూరు పెన్ పవర్ జులై 09:**

చిన్నపిల్లలలో వైకల్యాన్ని తగ్గించడానికి త్వరిత గుర్తింపు మరియు త్వరిత చికిత్స కల్పించడమే డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ లక్ష్యమని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్,ఎంపి డా.దగ్గుమళ్ళ ప్రసాద్ రావు పేర్కొన్నారు. బుధవారం జిల్లా ప్రధాన ఆసుపత్రి నందు జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రమును 178.21 లక్షలరూపాయలతో ఎన్ హెచ్ఎమ్ గ్రాంట్ నిధులతో చిత్తూరు పార్లమెంట్ సభ్యులు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,ఎమ్మెల్యేలు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రీయ బాలస్వస్థ్య కార్యక్రమ్ వాహనంను ముఖ్య అతిథులు జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపి మాట్లాడుతూ.. డిఈఐసి కేంద్రం ఆర్బియస్ కే రాష్ట్ర బాలఆరోగ్య స్వస్థ కార్యక్రమం కింద ఎన్ హెచ్ ఎమ్ జాతీయ ఆరోగ్యమిషన్ పరిపాలనలో పనిచేస్తుందని, చిన్నపిల్లలలో వైకల్యం తగ్గించడానికి త్వరిత గుర్తింపు మరియు త్వరిత చికిత్స కల్పించడమే ఈ కేంద్రం లక్ష్యం అని అన్నారు.ఈ కేంద్రం నాలుగు రకాల లోపాలపై 4డియెస్ ప్రధానంగా పనిచేస్తుంది. ఇందులో పుట్టుక సమయంలో లోపాలు, అభివృద్ధి లోపాలు, వ్యాధుల ద్వారా వచ్చే లోపాలు,పౌష్టికాహార లోపాలు మొత్తం 30 ఆరోగ్య సమస్యలు ఎంపిక చేయబడి స్క్రీనింగ్,త్వరిత గుర్తింపు మరియు ఉచిత చికిత్సకు లోబడి పనిచేస్తాయన్నారు.0-6 సంవత్సరాల పిల్లల నిర్వహణ ప్రత్యేకంగా డిఈఐసి స్థాయిలో జరుగుతుందని,6-18 సంవత్సరాల పిల్లలు పరిస్థితులు స్థానిక ప్రభుత్వం ఆరోగ్య కేంద్రాల ద్వారా నిర్వహించబడతాయని తెలిపారు.ఈ కేంద్రంలో చిన్నపిల్లల వైద్య నిపుణులు,దంత వైద్యులు,శ్రవణ,వాక్కు చికిత్స నిపుణులు, శారీరక థెరఫీ నిపుణులు,కంటి నిపుణులు,క్లినికల్ సైకాలజిస్ట్ మొదలగు స్పెషలైజేషన్ వారు ఇందులో పనిచేస్తారని, ఈ అవకాశాన్ని అవసరమైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ..జిల్లా ప్రధాన వైద్యశాల ప్రాంగణంలో రూ.178.21 లక్షలతో డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ (జిల్లా బాలల ముందస్తు చికిత్స కేంద్రం)ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. పుట్టిన పిల్లల్లో దాదాపు 5 శాతం మంది పిల్లలు నడవలేక పోవడం, మాట్లాడ లేకపోవడం, మానసిక,శారీరక ఎదుగుదల లేకపోవడం, తదితర లోపాలు ఉన్నాయని,వారికి థెరపీ ఇవ్వడం జరుగు తుందన్నారు.ఈ కేంద్రంలో చిన్న పిల్లల వైద్యనిపుణులతో పాటు,స్పీచ్ థెరపిస్ట్,ఈ ఎన్ టి స్పెషలిస్ట్, ఫిజియోథెరపిస్ట్ లు అందుబాటులో ఉంటారని,అవసరం ఉన్నవారు సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు.సాధారణంగా 3సం.ల నుండి 6 సం.ల వయసు లోపు పిల్లలకు ఇటువంటి లోపాలు ప్రారంభమవుతాయని, వాటిని సకాలంలో గుర్తించి వైద్యం అందిస్తే సమస్యను పరిష్కరించవచ్చున్నారు. జిల్లాలో సుదూర ప్రాంతాల నుండి జిల్లా ప్రధాన వైద్యశాలకు రావడం ఇబ్బందికరంగా ఉంటుందన్న ఉద్దేశంతో ప్రతి నియోజకవర్గానికి ఒక డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. దీనితో పాటు ప్రైవేట్ ఆసుపత్రుల ద్వారా కూడా ఈ వైద్య సేవలను అందించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.పిల్లలకు వారు



పుట్టిన ఆసుపత్రిలో వైద్యాధికారులు, నర్సులు మరియు ఏఎన్ఎంల ద్వారా మొదటిస్థాయి స్క్రీనింగ్ జరుగుతుందని,48 గంటల తర్వాత ఆరు వారాల వరకు ఆశ వాలంటీర్లు ఇంట్లోనే స్క్రీనింగ్ చేస్తారన్నారు. 6 వారాల నుంచి ఆరు సంవత్సరాల వరకు పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో,6-18 సంవత్సరాల పిల్లలను పాఠశాలల్లో పీహెచ్సీ/ యుహెచ్సి వైద్యులు స్క్రీనింగ్ చేస్తారన్నారు. లోపాలు గుర్తించిన పిల్లలకు డిఈఐసి సెంటర్ ద్వారా ఉచితంగా చికిత్స అందించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం చిత్తూరు లోని డిఐసి కేంద్రం నుంచి 50 మంది పిల్లలకు వైద్యం అందించబడుతుందని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చిత్తూరు జిల్లా ప్రధాన వైద్యశాల ప్రాంగణంలో డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం ఒక శుభ పరిణామమని,ఈ సేవా కేంద్రంలో మానసిక, శారీకరక ఎదుగుదల లేని పిల్లలకు అత్యాధునిక వైద్య సదుపాయాలను అందించడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పురపాలక మేయర్ అముద,చుడా చైర్మన్ కటారి హేమలత, డి ఎంఅండ్ హెచ్ఓ డా.సుధారాణి,డాక్టర్లు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఒకకిలో మామిడి రెండు రూపాయలా ?

## రైతులను కూటమి ప్రభుత్వం దివాలా తీయిస్తోంది
## పెట్టుబడి సహాయం,ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వలేదు
## రైతుల తలలు పగులగొట్టి,రౌడీ షీట్లు తెరుస్తారా?
## బంగారుపాళ్యంలో మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి

**బంగారుపాళ్యం (చిత్తూరు జిల్లా) పెన్ పవర్ జులై 9**

ఒకకిలో మామిడి రెండు రూపాయలా,ఇంత దారుణం ఎక్కడైనా ఉందా అంటూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.మామిడి రైతుల తరఫున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమిస్తుందని,వారికీ అండగా ఉంటుందని జగన్ స్పష్టం చేశారు. బుధవారం చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం పరిధిలోని బంగారుపాళ్యం మామిడి మార్కెట్ యార్డ్ ను జగన్ సందర్శించారు.ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. రైతుల జీవితాలను నాశనం చేయాలని కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. రైతులను కలవకుండా అంక్షలు విధిస్తున్నారని, ప్రభుత్వమే రైతుల మీద కుట్ర చేస్తోందని ఆరోపించారు. రైతులను రౌడీ షీటర్లతో పోలుస్తారా? వారి మీద రౌడీషీట్లు తెరుస్తామని బెదిరిస్తారా అంటూ మండిపడ్డారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదు. రైతులను పరామర్శిస్తే మీకెందుకు భయమని ఎద్దేవా వేశారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి దారుణంగా ఉందని,ఏ పంటకు గిట్టుబాటు ధర రావడం లేదన్నారు.మామిడి రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారని,వైసీపీ పాలనలో కిలోమామిడి 22 నుంచి 29 రూపాయలకు కొనుగోలు చేశామని తెలిపారు. పక్కన ఉన్న కర్ణాటక రాష్ట్రంలో కిలో మామిడిని 16 రూపాయలకు కొనుగోలు చేస్తుంటే,రాష్ట్రంలో చంద్రబాబు గాడిదలు కాస్తున్నారని తీవ్ర స్థాయిలో ప్రశ్నించారు. ఫ్యాక్టరీలు కూడా రైతులను మోసం చేస్తున్నాయని తెలిపారు.కూటమి ప్రభుత్వం రైతులను దివాలా తీయిస్తుందని ఆరోపించారు.లక్షల మెట్రిక్ టన్నుల మామిడి దిగుబడి వస్తుందని ముందే తెలిసినా, చంద్రబాబు ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు.తమ ప్రభుత్వం ఆర్ బి కే ల ద్వారా రైతులను చేయి పట్టుకుని నడిపించిందని, చంద్రబాబు వాటిని కూడా నిర్వీర్యం చేశారని ఆరోపించారు. ఇప్పటివరకు రైతులకు పెట్టుబడి సహాయం అందజేయలేదని, ఇన్పుట్ సబ్సిడీ కూడా ఇవ్వలేదన్నారు. నియోజకవర్గస్థాయి అగ్రిటెస్ట్ ల్యాబులు నిర్వీర్యం అయ్యాయని పేర్కొన్నారు.రైతులు పండించిన మామిడిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.రైతుల తరఫున వైసిపి ఉద్యమిస్తుందని, ప్రతి



రైతుకు అండగా ఉంటుందని జగన్ భరోసా ఇచ్చారు. జిల్లాలో ఎంతమంది రైతులకు కిలోకు 12 రూపాయలు చెల్లించారో చెప్పాలన్నారు. రైతులను పరామర్శించడానికి వస్తుంటే రెండు వేల మంది పోలీసులను ఏర్పాటు చేయడం ఏమిటని ప్రశ్నించారు. రైతుల తలలు పగలగొట్టారని,1200 మందిని అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మీరు పోలీసులా ? రాక్షసులా ? అంటూ పోలీసుల నుద్దేశించి ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ప్రలోభాలకు, లంచాలకు లొంగవద్దని, రేపు చంద్రబాబు పోలీసులను కూడా మోసం చేస్తే తానే మీ తరఫున పోరాడాల్సి వస్తుందని తెలిపారు. తాను ఎల్లప్పుడూ ప్రజల సమస్యల మీద పోరాడుతూనే ఉంటానని స్పష్టం చేశారు. నిద్రపోతున్న ఈ ప్రభుత్వాన్ని తట్టి నిద్రలేపడానికి తాను బంగారుపాళ్యంలో మామిడి రైతులను పరామర్శించడానికి వచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు సభ్యుడు మిథున్ రెడ్డి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, నారాయణస్వామి, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి, పూతలపట్టు నియోజక ఇంచార్జి సునీల్, చిత్తూరు నియోజకవర్గ ఇన్చార్జ్ విజయానంద రెడ్డి, సత్యవేడు నియోజకవర్గ ఇన్చార్జి రాజేష్,గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి కృపాలక్ష్మి, పూతలపట్టు మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి,వైసిపి నేత అనీషారెడ్డి,పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా ఎస్పీ మణికంఠ ఛందోల్ తో వాగ్వివాదం**

జగన్ పర్యటనలో భాగంగా చంద్రగిరి నియోజకవర్గానికి చెందిన యువజన నేత తలకు గాయమైందని రక్తం కారుతుండగా కాన్వాయ్ వద్దకు చేరుకున్నారు. దీంతో జగన్మోహన్ రెడ్డి కాన్వాయ్ లో వాహనం



నుంచి దిగి అతనిని పరామర్శించడానికి ప్రయత్నం చేశారు. అయితే పరిస్థితి అదుపు తప్పుతుందని జగన్ వాహనం నుంచి దిగకుండా చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు అడ్డుకున్నారు. దీంతో ఇద్దరికీ వాగ్వాదం జరిగింది.దీంతో జగన్ వాహనం నుంచి దిగకుండానే వెళ్ళిపోయారు.చాలా చోట్ల పోలీసులకు వైసిపి నాయకులకు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదాలు జరిగాయి. పోలీసులు చిత్తూరు నియోజకవర్గ ఇన్చార్జ్ విజయనంద రెడ్డి,జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి వాహనాలను లోనికి అనుమతించలేదని పోలీసులతో గొడవపడ్డారు.అలాగే ఒక కార్యకర్త పోలీసులతో గొడవపడుతూ రప్పా రప్పా నరికేస్తామని బెదిరించాడు. వైసిపీ కార్యకర్తలు పోలీసుల ఆంక్షలను ఏమాత్రం లెక్కచేయలేదు. హెలిపాడ్ దగ్గరికి 30 మంది కార్యకర్తలు, మార్కెట్ యార్డులోకి 500 మందిని మాత్రమే అనుమతిస్తామని పోలీసులు స్పష్టం చేశారు.అయితే పోలీసులను తోచుకుని వేల సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు మార్కెట్ యార్డులోకి ప్రవేశించారు. అలాగే మార్కెట్ యార్డ్ వెనుకవైపునున్న గోడ ఎక్కిలోపలికి ప్రవేశించారు.

**రోడ్డుమీద మామిడి పోసి నిరసన**

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బంగారుపాళ్యం పర్యటన సందర్భంగా కొందరు వైసీపీ నాయకులు తోతాపురి మామిడిని రోడ్లమీద పోసి నిరసన వ్యక్తం చేశారు. పోసిన మామిడికాయలను ట్రాక్టర్లతో తొక్కించారు. రెండు,మూడు ట్రాక్టర్ల మామిడికాయలను రోడ్డు మీద పోసి, తొక్కించడం పట్ల రైతులలో నిరసన వ్యక్తం అవుతుంది. ఇది మంచి పరిణామం కాదని మామిడి రైతులు అంటున్నారు.


## పంచాయతీ పురోగతి సూచిక శిక్షణా కార్యక్రమం...
### ఎంపీడీవో అప్పాజీ



**సీతారామపురం పెన్ పవర్ఁడ జులై 9**

పంచాయతీ పురోగతి సూచికపై సచివాలయ సిబ్బందికి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అప్పాజీ ఆధ్వర్యంలో రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ లో భాగంగా శిక్షణ తరగతులను నిర్వహించారు. సీతారామపురం మండల స్థాయిలో పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్( వి 2.ఓ ఎఫ్వై 2023-24) మండల స్థాయి అధికారులు, డిజిటల్ అసిస్టెంట్లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లకు, ఏఎన్ఎం లకు, పంచాయతీ కార్యదర్శులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయాల వారీగా గ్రామాల అభివృద్ధిలో భాగంగా ప్రజలకు అందించాల్సిన అవసరాలు, గ్రామ సమస్యల పరిష్కారం పై చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మస్తాన్ వలి , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హనీ నిస్సి, హౌసింగ్ ఏఈ రామకృష్ణ, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో శ్యామలాదేవి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ సేవలో ఎమ్మెల్యే బొజ్జల



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, జూలై 9**

దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో కనకదుర్గమ్మను విజయవాడ పర్యటనలో భాగంగా బుధవారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దర్శించుకున్నారు. ముందుగా ఆయనకు ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించి అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. అమ్మవారి ప్రసాదం, చిత్రపటం, శేషవస్త్రాన్ని ఆలయ అధికారులు అందజేశారు. ఎమ్మెల్యే వెంటా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు పాల్గొన్నారు.

## కిరాణా షాపులపై పోలీసులు దాడులు



**శ్రీకాళహస్తి,పెన్ పవర్, జూలై 9.**

సేఫ్ క్యాంపస్ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు పట్టణంలోని కొత్తపేటలో ఉన్న జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పరిసరాల్లో ఉన్న కిరాణా షాపులపై బుధవారం వన్ టౌన్ పోలీసులు దాడులు జరిపారు. నిషేధిత ఉత్పత్తులు అమ్మకాలు చేస్తున్న దుకాణాల యాజమాన్యాలపై కోప్టా చట్టం కింద జరిమానా విధించారు. నిషేధిత బీడీలు, సిగరెట్లు విక్రయిస్తే చర్యలు తప్పవని సీఐ గోపి హెచ్చరించారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 13వ తేదీన కళామందిరంలో త్యాగరాజ ఆరాధనోత్సవం

**పలమనేరు పెన్ పవర్ జులై 09**

ఈనెల 13 వ తేదీ ఆదివారం మండల కేంద్రంలోని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కళామందిరంలో జాయినింగ్ ది డాట్స్ ఫౌండేషన్ వారి సహకారంతో త్యాగరాజ ఆరాధన ఉత్సవం నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు పైనేని తులసినాథం నాయుడు బుధవారం తెలిపారు. ప్రముఖ విద్వాంసులు సాయి తేజస్ చంద్రశేఖర్ (గానం) అర్జున్ దినకర్ (వయోలిన్)జి.ఎస్. నాగరాజు (మృదంగం) సుమనా చంద్రశేఖర్ (ఘటం)సంగీత కచేరి నిర్వహిస్తారన్నారు. ఉదయం 10గంటల నుండీ మధ్యాహ్నం 1గంట వరకూ కార్యక్రమం ఉంటుందన్నారు. కావున ఔత్సాహికులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు.




## జముక్కుంటి సేవలో రాజ్యసభ సభ్యులు శ్రీపాక వెంకట సత్యనారాయణ





**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, జూలై 9**

భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ ఛైర్మన్, రాజ్యసభ సభ్యులు శ్రీపాక వెంకట సత్యనారాయణ రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి ఆలయానికి కుటుంబ సభ్యులతో విచ్చేసారు వారికి కోలా ఆనంద్ ఘనంగా కలంకారీ దుశ్శాలవు కప్పి, పూల మాలలుతో సత్కరించి స్వాగతం పలికారు. కుటుంబ సమేతంగా విచ్చేసిన ఎంపీ కి స్వామీ అమ్మవార్ల దర్శన అనంతరం వేదపండితులు చేత ఆశీర్వాదం, తీర్థప్రసాదాలు, స్వామీ వారి చిత్ర పటాన్ని ఇవ్వడం జరిగింది.అనంతరం ఎంపీ శ్రీ పాక మాట్లాడుతూ కేంద్రంలో ఇటు రాష్ట్రాలలో ఏర్పడిన "ఎన్డీయే డబుల్ ఇంజన్ సర్కారు" వలన 2047 నాటికి భారత్ విశ్వగురువుగా నిలవడం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నరేంద్ర మోదీ కి శ్రీకాళహస్తీశ్వరా స్వామీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నాని ఎంపీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర భాజాపా కార్యవర్గ సభ్యులు కంద్రిగ ఉమ, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, మండల అధ్యక్షులు వేడం కృష్ణయ్య, పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, తిరుమలశెట్టి నరేష్, ఆర్. హరీష్ రెడ్డి, బాగీర్తి వెంకటేష్, కుప్ప ప్రసాద్, కోనేటి అయ్యప్ప, రవితేజ, హరి, చిన్న, పవన్, చెంచు రెడ్డి, చోటు, కుమార్, దొర బాబు, గిరిధర్ సాయి, నానీ తదితరులు పాల్గొన్నారు.

## భవానికి అంతర్జాతీయ స్థాయిలో రెండు స్వర్ణాలు
### - సోమిరెడ్డి అభినందన
### సోమిరెడ్డి ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం.

**ముత్తుకూరు, (పెన్ పవర్) జులై 9**

అంతర్జాతీయ స్థాయిలో జరిగిన పారా అథ్లెటిక్స్ గ్రాండ్ ప్రీ పోటీల్లో నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలానికి చెందిన వి. భవాని అద్భుత ప్రతిభ కనబరిచి రెండు స్వర్ణ పతకాలు సాధించి మన రాష్ట్రానికే కాదు దేశానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి , భవానిని ప్రత్యేకంగా అభినందించారు. దివ్యాంగులు ఈ విధంగా ప్రపంచ స్థాయిలో ప్రతిభను చాటుకోవడం హర్షణీయం. భవాని భవిష్యత్తు కోసం అవసరమయ్యే సహాయాన్ని కూడా సోమిరెడ్డి ఫౌండేషన్ ద్వారా అందిస్తాం అని తెలిపారు.




## ప్రభుత్వ రంగాలను కాపాడండి
### సిఐటియు కోడె రమణయ్య

**సీతారాంపురం పెన్ పవర్ఁడజూలై 9**

ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయకుండా సిఐటి నాయకుడు కోడె రమణయ్య రాజకీయ పార్టీలు అందరూ కలిసి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని మండల సిఐటి నాయకుడు కోడే రమణయ్య పేర్కొన్నారు. బుధవారం కార్మిక సంఘాల పిలుపుమేరకు దేశవ్యాప్త సమ్మె సందర్భంగా అన్ని రకాల కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తాసిల్దార్ కృష్ణారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేటీకరణ విధానాలను వేగంగా అమలు చేస్తూ కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక వర్గానికి వ్యతిరేకంగా 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లను తెచ్చిందన్నారు. అటువంటి లేబర్ కోడ్ రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని, అంగన్వాడీ ఆశా లను ప్రభుత్వ రంగ కార్మికులగా గుర్తించి కనీస వేతనం 26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఒప్పంద జీవోలు విడుదల చేయాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. నాలుగు లేబర్ కోడ్స్ రద్దుచేసి కార్మిక చట్టాలను పటిష్ట పరచాలన్నారు. అంగన్వాడి ఆశా కార్మికులను కు 10 లక్షల ఇన్సూరెన్స్ కల్పించాలని, అంగన్వాడి ఆశలకు



పిఎఫ్ పిఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పీహెచ్సీ సమావేశాలకు టీఏ,డీఏలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు మమత, ఆదిలక్ష్మి, సుహాసిని, బేబీ షాలిని, రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి-చాపల వెంకటేశ్వర్లు




**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 9**

కేంద్రకార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మెపిలుపుమేరకు తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపాలిటీ కార్యక్రమాలు కార్మికులు నిరసన ర్యాలీ చేపట్టారు.మున్సిపల్ కార్యాలయం నుండి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం గాంధీ మహాత్మునికి విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు చాపల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గాన్ని దగా చేస్తూ అనేక నిర్ణయాలు తీసుకోవడం విడ్డూరం ఉందని తెలిపారు.29 కార్మిక చట్టాల్ని నాలుగు లేబర్ కోడ్ లు గా మారుస్తూ కార్మికులకి రక్షణ లేకుండా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఎనిమిది గంటల పని విధానంలో 12 గంటలు పని విధానం తీసుకొచ్చే ప్రయత్నం దుర్మార్గమైందని తెలిపారు. గతంలో సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయడంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తుందని మండిపడ్డారు.తక్షణం నాయుడుపేట మున్సిపాలిటీ కార్మికుల్ని ఆప్కాస్ లో నమోదు చేయాలని,ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్మికుల సమస్యలు పరిష్కారం పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నెలవల హరికృష్ణ,మధు,మైలారి శ్రీనివాసుల ,రమణమ్మ,ఆరావళి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశంపార్టీ విధేయులకు సింగిల్ విండోలో సముచితస్థానం

**పలమనేరు పెన్ పవర్ జులై 09**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన జాబితా ప్రకారం పలమనేరు నియోజకవర్గము లోని గంగవరం మండల సింగిల్ విండో చైర్మన్ గా ప్రసాద్ నాయుడు ను నియమించారు.అలాగే సింగిల్ విండో డైరెక్టర్లుగా మండలము లోని పత్తికొండకు చెందిన హరిబాబు మరియు కొత్తపల్లెకు చెందిన శివరామిరెడ్డి(రాము) ఉన్నారు.



**విధేయులకే టీడీపీలో సముచిత స్థానం**

సింగిల్ విండో చైర్మన్ గా ఎన్నికైన ప్రసాద్ నాయుడు మొదటి నుండి తెలుగుదేశంపార్టీ అభివృద్ధికి ఎంతో కృషిచేశారు.ఆయన సాధారణ కార్యకర్త నుండీ,మండల పార్టీ అధ్యక్షులుగా రెండు పర్యాయాలు,చిత్తూరు జిల్లా పార్టీ సహాయ కార్యదర్శిగా ఒకసారి పనిచేసి అందరి మన్ననలు పొందారు. ఇక డైరెక్టర్ హరిబాబు మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా 7సార్లు, పలమనేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఒకసారి,చిత్తూరు జిల్లా రైతుసంఘం కార్యదర్శిగా ఒకసారి పనిచేసి పార్టీలో మంచి గుర్తింపు పొందారు. అలాగే మరో డైరెక్టర్ శివరామిరెడ్డి(రాము) కొత్తపల్లె పంచాయతీ టీడీపీ అధ్యక్షులుగా దాదాపు మూడు సార్లు,ఒకసారి యూనిట్ ఇంచార్జిగా పనిచేసి,గత సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ కంచుకోటగా ఉన్న కొత్తపల్లె పంచాయతీ నందు టీడీపీకి మంచి మెజారిటీ సాధించడానికి ఎంతో కృషి చేసినట్లు మంచి పేరుంది.ఇది గమనించిన పార్టీ అధిష్టానం మరియు ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి చొరవతో ఈ ముగ్గురికీ పదవులు కట్టబెట్టి తగిన గుర్తింపు నిచ్చింది.ఈసందర్భంగా పదవులు పొందిన ముగ్గురునీ పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలతో ముంచెత్తారు.

## మెగా పీటీఎం 2.0ను జయప్రదం చేయండి -ఎం ఈ ఓ

పెళ్లకూరు, పెన్ పవర్, జూలై 9



రాష్ట్రవ్యాప్తంగా, జరుగుతున్న మెగా 2.0 (తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం) ను పెళ్లకూరు మండలం లో కూడా గురువారం నాడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని దీనికి సంబంధించి ఇప్పటికే విద్యాశాఖ అందించిన మార్గదర్శక కార్యక్రమాలను సవ్యంగా జరుగుటకు ముందుగా సమావేశాలను ప్రధానోపాధ్యాయులతో చర్చించి తగని ప్రణాళికను తయారు చేసుకున్నారని దీనిలో భాగంగా ఫోటో బూత్, క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యా సంబంధమైన ప్రగతి నివేదికలు మొక్కలు పెంపకం తదితర వినూత్నమైన కార్యక్రమాలతో మండలంలోని ఉన్నత , ఆదర్శ , మరియు బిపిఎస్ పాఠశాలలో( 28 పాఠశాలలలో) ఈ కార్యక్రమం ఒక పండుగ వాతావరణం లో జరుగుతుందని , దీనిలో విద్యార్థుల తల్లిదండ్రులు ఎస్ఎంసి లు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల మధ్య ఒక ఆత్మీయ సంబరం జరుగుతుందని ఎంఈఓ మించల శంకరయ్య తెలియజేశారు, ఈ కార్యక్రమానికి పై తెలిపిన 28 పాఠశాల సంబంధిత ఎస్ఎంసి, విద్యార్థుల తల్లి/దండ్రులు, పాఠశాల కోసం అభిమానం ఉన్న ప్రజాప్రతినిధులు, దాతలు (రాజకీయాలు కతీతంగా), అధికారులు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవచ్చునని తెలియజేశారు.

## బీవీ పురంలో సూపరిపాలనలో తొలి అడుగు





శ్రీకాళహస్తి, పెన్ పవర్, జూలై 9

శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా బుధవారం బివి పురం గ్రామ పంచాయతీ పరిధిలో తెలుగుదేశం పార్టీ నాయకులు పర్యటించి కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పాలన గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అక్షింతల కృష్ణయాదవ్, చిలకం పాపిరెడ్డి,కామేష్ యాదవ్, ఆర్. సుభాషిని,రవీంద్రనాథ్ రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి,జగన్నాథం నాయుడు, వెంకట సుబ్బారెడ్డి, ,చరణ్,రమేష్ నాయుడు , రేవుళ్ళ రమేష్,కమ్మ కొత్తూరు,రమేష్ నాయుడు,శివ ప్రసాద్, కృష్ణమనాయుడు, బ్రాహ్మణపల్లి కృష్ణమ నాయుడు, హరికృష్ణ, రఘు, సుబ్బరాయులు ,పవన్ రాయల్, గోపి రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం

### కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి పై చేసిన వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నాం సూళ్లూరుపేట శాసన సభ్యురాలు నెలవల విజయ శ్రీ




సూళ్లూరుపేట, పెన్ పవర్, జూలై 9

నెల్లూరు జిల్లా కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని సూళ్లూరుపేట శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. మన భారతదేశంలో మహిళలను గౌరవించడం సాంప్రదాయమని కానీ వైసీపీ నేతలు మాత్రం దానికి విరుద్ధంగా మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఇప్పటికీ మానుకోలేదని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అసెంబ్లీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణిని కూడ ఇలాగే అసభ్యకరంగా మాట్లాడారని ప్రజలు బుద్ధి చెప్పి 11 సీట్లు ఇచ్చినా కూడా వైసిపి నేతల్లో మార్పు రాలేదని, ఆమె వ్యక్తిగత విషయాలను గురించి మాట్లాడడం సమంజసం కాదని ఇలాంటి విషయాలను కూడా వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఖండించాలని, పవన్ కళ్యాణ్ ని వ్యక్తిగతంగా మాట్లాడారని, అదేవిధంగా అమరావతిలోని మహిళలను వేశ్యలు అని మాట్లాడడం దారుణం అని మన సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలవేటి సంజీవయ్య కూడా ఇలాంటి విషయాలను ఖండించకపోగా సమర్థించడం కరెక్ట్ కాదని తెలిపారు.

# ముక్కల మోహిత్ కృష్ణను అభినందించిన ఆర్యవైశ్యులు.











కావలి పెన్ పవర్ జూలై 9

కావలి పట్టణంలో ప్రముఖ ఆర్యవైశ్యులు మరియు చార్టెడ్ అకౌంటెంట్ లో సీనియర్ ముక్కల నందగోపాల్ తనయుడు ముక్కాల మోహిత్ కృష్ణ చార్టెడ్ అకౌంట్ కోర్సులో అతి చిన్న వయసులో ఉత్తీర్ణులు అయిన సందర్భంగా బుధవారం స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఉన్న బీమాస్ కేఫ్ అధినేత సోమిశెట్టి సునీల్ తన కేఫ్లో శాలువా కప్పి సత్కారం చేసి అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టడం జరిగింది. అనంతరం మోహిత్ కృష్ణను తన తండ్రి నందు సమక్షంలో చిరు సత్కారం చేయడం సునీల్ మిత్రబృందం మరియు ఆర్యవైశ్య లు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, మోహిత్ కృష్ణ పట్టుదలతో చదవడం తమ తాతయ్య తండ్రి క్రమశిక్షణలో మెలగడం చిన్న వయసులో కావలి పట్టణంలో సిఏ లో ఇంతవరకు ఎవరు సాధించలేదని వారు తెలిపారు.తను తల్లిదండ్రులు కష్టపడి చదివించి తన కుమారుడు ప్రయోజకులం మనము ప్రస్తుత సమాజంలో ఎంతమందిని చూస్తున్నాము, తన కుమారుడు సాధించిన ఈ ఘనత వాళ్ళ తల్లిదండ్రులకి ఎంతో పేరు ప్రతిష్టలు తీసుకొచ్చాయని అలాగే చదువుకున్న పాఠశాలలో కూడా కీర్తి తీసుకువచ్చినట్లు వారు తెలిపారు. అలాగే రానున్న రోజుల్లో తను చేసే వృత్తిలో ఇంకా మంచి గొప్ప విజయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సునీల్ మిత్రులు మద్దుల నరసింహారావు, గుర్రం రవికుమార్, తేజ,గాదంశెట్టి మారుతి, పి. నాగరాజు బొగ్గవరపు సత్య, నల్లూరు మధు, పేరూరి సుమన్, దుగ్గిసెట్టి లక్ష్మణ్, అమర హరి, వేముల సునీల్,నూనె మోహన్, జీఎస్టీ శ్రీధర్, ఓరుగంటి బాబు, ఓరుగంటి నరసింహ, తదితరులు ముక్కల మోహిత్ కృష్ణ. ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# దేశవ్యాప్త సమ్మెకు కదం తొక్కిన కార్మికులు

### నాయుడుపేట సిఐటియు కార్యాలయం నుండి ర్యాలీగా బజారు వీధుల మీదగా అంబేద్కర్ బొమ్మ వద్దకు వెళ్లి మానవహారం నిర్వహించారు






నాయుడుపేట, పెన్ పవర్, జూలై 9

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ధనలక్ష్మీ గారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చి పెట్టుబడిదారులకు లాభాలు చేకూరుస్తూ కార్మికులపై ఉక్కు పాదం మోపుతుంటే ప్రశ్నించాల్సిన రాష్ట్ర పార్టీలు టిడిపి జనసేన బిజెపితో కూటమిగా చేరి కార్మికులకు నష్టం చేకూర్చే చట్టాలను బలపరుస్తున్నారని కూటమి ప్రభుత్వ విధానాలు కార్మికులు ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో వారికి గట్టిగా బుద్ధి చెప్తారని అన్నారు ఈ సందర్భంగా సిఐటియు మండల నాయకులు శివకవి ముకుందా ఎస్ మహేష్ బాబు మాట్లాడుతూ కార్మికులకు నష్టాలు కలిగించే చట్టాలు ప్రజలు కార్మికులు కరోనాతో బాధపడుతున్న తరుణంలో చట్టాలను తెచ్చారని కార్మికులకు పాత చట్టాలు లో కనీస సుప్రీంకోర్టు కనీస వేతన చట్టం అమలు చేసిన లేబర్ అధికారులు ఈ చట్టం కార్మికులకు అమలు చేస్తున్నారా లేదా పట్టించుకోలేదని పిఎఫ్ ఈఎస్ఐ బోనస్ కాస్త కోస్తా పోరాడి సాధించుకుంటున్నారని ఇప్పుడు కొత్త చట్టాలు 42 చట్టాలను నాలుగు కోడలుగా మార్చి పోరాడే హక్కు లేకుండా ఈ చట్టంలో కనపరిచారని ఈ కొత్త చట్టాలను రద్దు చేయాలన ఈరోజు కార్మికులు పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమయ్యారని రాబోయే రోజుల్లో ఈ చట్టాలను రద్దు చేయకుంటే పెద్ద ఎత్తున పోరాటాలు చేపడతామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో క్యారడార్ కమిటీ సభ్యులు అబ్దుల్లా అంగనవాడి ప్రాజెక్టు ఎన్ శ్యామలమ్మ ఆశా వర్కర్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు సుజాత పెళ్లకూరు మండల నాయకులు మణెమ్మ మధ్యాహ్నం భోజనం జిల్లా కార్యదర్శి కే విజయమ్మ మండల నాయకులు వానమ్మ ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు రమణయ్య వ్యాన్ డ్రైవర్ల యూనియన్ నాయకులు మస్తాన్ రెడ్డి గిరిజన సంఘం నాయకులు మణెమ్మ ఆవాజ్ కమిటీ సభ్యులు ఎస్కే కాలేశా తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రజ్యోతి సీనియర్ స్టాఫ్ ఫోటోగ్రాఫర్ పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

### – ఏపీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్




చిత్తూరు పెన్ పవర్ జులై 09

వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి బంగారుపాళ్యం పర్యటనలో భాగంగా ఫోటోల చిత్రీకరణ నిమిత్తం విధి నిర్వహణలో ఉన్న చిత్తూరు నగర ఆంధ్రజ్యోతి సీనియర్ ఫోటో జర్నలిస్ట్ శివకుమార్ పై దాడి చేసినవారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు కవరకుంట్ల జయరాజ్, జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ డిమాండ్ చేశారు. ఫోటోగ్రాఫర్ పై దాడిని నిరసిస్తూ ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు బుధవారం సాయంత్రం చిత్తూరు గాంధీవిగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. బంగారుపాళ్యం మామిడికాయల మార్కెట్ యార్డ్ వద్ద ఫోటోలు తీస్తున్న ఫోటోగ్రాఫర్ ను కొట్టడం, కెమెరాకు సంబంధించి మెమోరీ కార్డుని లాక్కోవడం దారుణమన్నారు.దాడి చేసిన వారిపై వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దర్యాప్తు చేసి దాడులకు కారణమైన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని కోరారు. జర్నలిస్టుల రక్షణ కోసం ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఓ ప్రత్యేకమైన చట్టాన్ని రూపొందించాలని కోరారు.మీడియా కమిషన్ ఏర్పాటు చేయడం వల్ల ఇలాంటి దాడులను నివారించవచ్చని సూచించారు. జర్నలిస్టులపై దాడులను ఆపకపోతే,రానున్న రోజుల్లో ఏపీడబ్ల్యూజేఎఫ్ తరఫున ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఏపీడబ్ల్యూజేఎఫ్ కోశాధికారి కృపానందరెడ్డి,చిత్తూరు నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేశవులు, బాలసుబ్రమణ్యం, సంయుక్త కార్యదర్శులు కుభేంద్రన్,ప్రసాద్ కోశాధికారి నాగరాజు, ఏపీడబ్ల్యూజేఎఫ్ సీనియర్ నేతలు మంజునాథ్,మురళి దాము,సిఐటియు జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి ప్రసన్నకుమార్ రెడ్డి క్షమాపణ చెప్పాలని జనసేన డిమాండ్...




కావలి పెన్ పవర్ – (ఆర్సీ ఇంచార్జ్ ) జులై 9

కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను జనసేన పార్టీ తీవ్రంగా ఖండించింది. ప్రసన్నకుమార్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆయన తక్షణమే క్షమాపణ చెప్పాలని కావలి జనసేన నియోజకవర్గ కో ఆర్డినేటర్ సుదీర్, నియోజకవర్గ అధికార ప్రతినిధి మన్నేపల్లి రుషికేశ్ వీర మహిళల కొప్పుల లక్ష్మి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జనసేన నాయకులు మాట్లాడుతూ వైసీపీ మాజీ శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి నియోజకవర్గ ఆత్మీయ సమావేశంలో మహిళ ఎమ్మెల్యేగా ప్రశాంతి రెడ్డికి ఇవ్వాల్సిన గౌరవం లేకుండా అనుచితంగా మాట్లాడటం దారుణమన్నారు. ఇది జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తున్న వైఖరి అని పేర్కొన్నారు. గతంలో కూడా వైసీపీ నాయకులు ఇదే విధంగా నోటికొచ్చినట్లు మాట్లాడాలని వైసీపీ అధిష్టానం వీరికి నేర్పిస్తున్నట్టుందని విమర్శించారు. గతంలో జగన్మోహన్ రెడ్డి పవన్ కళ్యాణ్ భార్య, వ్యక్తిగత జీవితంపై ఏ విధంగా మాట్లాడారో, అదే వైఖరిని ఈరోజు వైసీపీ నాయకులు అవలంబిస్తున్నారని అన్నారు. ప్రసన్నకుమార్ రెడ్డి ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా రాజకీయాలలో ఎలా హుందాగా నడుచుకోవాలో తెలియదా అని ప్రశ్నించారు. ప్రసన్నకుమార్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలకు మద్దతుగా మాట్లాడిన అనిల్ కుమార్ యాదవ్‌తో పాటు వారికి మద్దతుగా నిలిచిన నాయకులందరిపైనా కూడా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. డీజీపీ ఈ విషయంపై జోక్యం చేసుకొని, వారిపై క్రిమినల్ కేసులు పెట్టి క్షమాపణ చెప్పించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎన్నికల్లో మరలా ఓడిపోతామనే భయంతోనే ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, రాజకీయంగా విమర్శించుకోవాలి తప్ప వ్యక్తిగత విషయాల్లోకి, ముఖ్యంగా మహిళల పట్ల అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని జనసేన నాయకులు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సాదు శ్రీధర్, బెల్లంకొండ మస్తాన్, బాలు, వెంకయ్య, కిషోర్, కాలేబు నాయుడు, వీర మహిళలు ప్రసన్న, యామిని, జయలక్ష్మి,పద్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పథకానికి ఈనెల 13 వరకు ఫిర్యాదుల స్వీకరణ



కావలి పెన్ పవర్ – (ఆర్సీ ఇంచార్జ్ ) జులై 9

కావలి రూరల్ మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏ.డి. సిహెచ్ నాగరాజు, మరియు మండల వ్యవసాయ అధికారి ఏ లలిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి అరుల జాబితాను ప్రభుత్వం సిద్ధం చేసింది అన్నారు. అర్హత ఉన్న రైతులు జాబితాను రైతు సేవ కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు ఆమె తెలిపారు. అన్నదాత సుఖీభవకు అర్హులైన రైతులు గ్రీవెన్స్ సమర్పించడానికి ఈనెల 13 న చివరి తేదీ అన్నారు. రైతులు సంబంధిత రైతు సేవ కేంద్రాల్లో పేర్లను పరిశీలించుకొని వి ఏ ఏ లకు తెలపాలన్నారు. అన్నదాత సుఖీభవ జాబితాలో పేర్లు నమోదు కానీ రైతులు వారి పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. ఈనెల 13 వరకు మాత్రమే ఈ అవకాశం ఉందన్నారు ఈ సమాచారం రైతులకు మరింత చేరేలా సిబ్బంది ముమ్మర ప్రచారం చేయాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ రిసోర్స్ సెంటర్ వ్యవసాయ అధికారి గీతా కుమారి, హార్టికల్చర్ అధికారి ఎం సుధామయి, వి ఏ ఏ బలరాం, రైతులు పాల్గొన్నారు.

## మేగా పేరెంట్స్ డే నిర్వహణకు సర్వసన్నద్ధం

### మెగా పేరెంట్స్ డే సమావేశాలను విజయవంతం చేయాలి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



చిత్తూరు పెన్ పవర్ జులై 09

చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలు,జూనియర్ కళాశాలల్లో నిర్వహించనున్న మెగా పేరెంట్స్ డే సమావేశాలను అందరి సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. ఈనెల 10వ తేదీన నిర్వహించే మెగా సమావేశాలను నిర్వహణ ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న 2,437 ప్రభుత్వ, ప్రైవేటు 506 పాఠశాలలు,50 జూనియర్ కళాశాలలో మెగా పిటిఎంకు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనేలా ప్రైవేట్ జూనియర్ కళాశాలలు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లావ్యాప్తంగా మూడు లక్షల మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి కార్యక్రమాలు విజయవంతం చేయాలని తెలిపారు. ఆయా నియోజకవర్గ స్థాయిలో ఆ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివే ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులు వారి తల్లి పేరున ఒక మొక్కనాటే కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రోటోకాల్ ప్రకారం అన్ని కార్యక్రమాలు క్రమ పద్ధతిలో అమలు చేయాలన్నారు. మధ్యాహ్నం భోజనం అందరికి అందేటట్లు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఎస్.ఆర్.వి.కె.ఎం.కిట్స్ అందరికి అందేటట్లు, యూనిఫామ్స్ అందరూ వేసుకునేటట్లు,తల్లికి వందనం రాని అర్హులైన వారు ధరఖాస్తు చేసుకోవడానికి వీలుగా ఏర్పాట్లు చేయాలన్నారు.ప్రతి పాఠశాల,కళాశాల విద్యార్థులందరికి హెల్త్ చెక్ అప్స్ పూర్తి చేసి ప్రతి విద్యార్థికి హెచ్ పిసి కార్డ్స్ పూర్తి వివరాలతో అందేటట్లు చూడాలన్నారు. విద్యార్థులంతా స్కూల్ యూనిఫామ్ తో హాజరయ్యేలా చూడాలన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మెగాపిటిఎంనిర్వహించాలన్నారు. ముందస్తుగా వకృత్వ,వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించాలన్నారు. సమావేశం రోజు తల్లిదండ్రులకు లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్,టగ్ ఆఫ్ వార్ వంటి పోటీలు నిర్వహించాలన్నారు. ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

# కదం తొక్కిన ఎర్ర జెండా -కావలి లో సార్వత్రిక సమ్మె సక్సెస్







**కావలి పెన్ పవర్ – (ఆర్సీ ఇంచార్జ్) జులై 9**

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా బుధవారం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో ఏరియా ఆసుపత్రి నుండి పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ కార్మిక సంఘాల నాయకులు సీ.ఐ.టీ.యూ తరపున ఎస్.కె రెహనా బేగం, పసుపులేటి పెంచలయ్య, ఏ.ఐ.టీ.యూ.సీ నుండి దామా అంకయ్య మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను తీసుకొస్తున్నదని ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకు రావడం జరిగిందని దీనివలన కార్మికులకు పని భద్రత లేకుండా పోతుందని అన్నారు. అంతేకాకుండా కార్మికులు ప్రశ్నించి పోరాడే హక్కు కూడా కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసి కార్మికుల కుటుంబాలను వీధులపాలు చేస్తూ ఆధాని అంబానీ లాంటి పారిశ్రామిక వ్యక్తులకు లాభాలు చేకూర్చి పెడుతున్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు పారిశ్రామికవేత్తలకు దోచిపెట్టడమే పనిగా పెట్టుకున్నారని అంగన్వాడి, ఆశా, డైలీ, స్కూల్ స్లీపర్లకు తక్కువ జీతాలు ఇచ్చి ఎక్కువ పనులు చేయిస్తున్నారని వీరు ఎన్నో సంవత్సరాల నుండి తక్కువ జీతాలతో ఎక్కువ పనులు చేస్తున్నప్పటికీ పర్మినెంట్ చేయకపోవడం చాలా అన్యాయం అన్నారు. ఉపాధి పనులు కూడా కుదించి వ్యవసాయ కార్మికులను పేదలను ఇబ్బందులు పెడుతున్నారని రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక రైతులు అల్లాడుతున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నాయని ప్రభుత్వాలు కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరుగుతుందని ఈ సమ్మెలో ఎక్కువమంది పాల్గొన్నారని ఇప్పటికైనా ఈ నిరసన ర్యాలీలను కార్మికుల ఆవేదనను పరిగణలోకి తీసుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరి సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వై.కృష్ణమోహన్, %ఐ%. వెంకయ్య, ఏఐటీయూసీ నాయకులు నాగరాజు, మల్లె అంకయ్య,ఏఐఫ్టియూ న్యూ నాయకులు కె.శ్యామలమ్మ, కే లక్ష్మారెడ్డి మున్సిపల్ వర్కర్స్ నాయకులు పి.శీనయ్య, అంగన్వాడీ యూనియన్ నాయకులు జయంతి కుమారి, %చ%. సుభాషిణి, ఆశా వర్కర్స్ నాయకురాలు వసుందర దేవి, స్కూల్ స్వీపర్స్ నాయకులు %జు%. ఆదిలక్ష్మి తోపాటు కార్మికుల నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడీలు పంచాయితీ కార్మికుల లేబర్ కోడ్లను రద్దు చేయాలని ర్యాలీ




**శ్రీ కాళహస్తి పెన్ పవర్, జులై 9**

సార్వత్రిక సమ్మెలో భాగంగా ఏర్పేడు లో అంగన్వాడీలు పంచాయతీ కార్మికులు. లేబర్ కోడ్లను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి నశించాలని. కనీస వేతనం 26000 ఇవ్వాలని. నినాదాలు ఇస్తూ దాదాపు 12 0 మంది ఈ కార్యక్రమంలో భారీ ర్యాలీగా అంబేద్కర్ కూడలి వద్ద నుంచి పోలీస్ స్టేషన్ మీదుగా వెంకటగిరి రోడ్డు నుంచి అంబేద్కర్ సర్కిల్ వద్ద ముగించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు షేక్ కరీముల్లా మాట్లాడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ క కోడ్లకు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం మన చంద్రబాబునాయుడు గారు తమ మంత్రివర్గ సమావేశంలో ఈ చట్టాలు కనుకూలంగా తీర్మానం చేయడం కార్మికులకు ఉద్యోగులకు తీవ్ర నష్టం చేసిన వారయ్యారని. మీరందరినకి అన్యాయం చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రంగయ్య. రాంబాబు. వెంకటేశ్వరరావు. బాలకృష్ణ. వెంకటాద్రి. అంగన్వాడి నాయకులు. భాగ్యలక్ష్మి. పాండురంగమ్మ. లక్ష్మి. అశోకరాణి. లీల. గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థల సమీపంలో పొగాకు ఉత్పత్తులు అమ్మితే కఠిన చర్యలు...

### కావలి రూరల్ ఎస్సై తిరుమలరెడ్డి...



**కావలి పెన్ పవర్ – ( ఆర్సి ఇంచార్జ్ ) జులై 9**

యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మాదక ద్రవ్యాలు, పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో వీటి విక్రయాలను అరికట్టేందుకు సి. ఓ.టీ.పి.ఎ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోనున్నట్లు కావలి రూరల్ ఎస్ఐ తిరుమల రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర డిజిపి మరియు జిల్లా ఎస్పీ ఇచ్చిన ఉత్తర్వుల మేరకు కావలి రూరల్ సీఐ.జి.రాజేశ్వరరావు ఆదేశాల మేరకు కావలి మండలంలోని కళాశాలలు, జడ్పీ ఉన్నత పాఠశాలలు, ఎంపీపీ పాఠశాలలు, ఇతర విద్యా సంస్థల సమీపంలో 100 మీటర్ల లోపు ఉన్న చిల్లర దుకాణాలు, బడ్డీ కొట్లు, కూల్ డ్రింక్ షాపుల యజమానులు ప్రభుత్వ నిషేధిత పొగాకు ఉత్పత్తులైన సిగరెట్లు, ఖైనీలు, గుట్కాలు అమ్మకూడదని వారి సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. నిబంధనలు అతిక్రమించి సదరు వస్తువులు విక్రయించిన దుకాణాల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఆదేశాలు మండలంలోని అన్ని పాఠశాలల సమీపంలో ఉన్న వ్యాపార సంస్థలన్నింటికీ వర్తిస్తాయని తెలిపారు. యువతను మాదక ద్రవ్యాల ఊబిలోకి దించకుండా వారి భవిష్యత్తును కాపాడటమే తమ లక్ష్యమని ఎస్ఐ తిరుమల రెడ్డి పేర్కొన్నారు. ఈ తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## పంచాయతీ పురోగతి సూచిక వెర్షన్ 2.0 పై శిక్షణా కార్యక్రమం.

### ఎం.పీ.డీ.వో . వి రజినీకాంత్

**అల్లూరు పెన్ పవర్ఛ (ఆర్సి ఇంచార్జ్) జులై 9**

పంచాయితీ పురోగతి సూచిక వేర్షన్ 2.0 పై అల్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి. రజినీకాంత్ ఆధ్వర్యంలో బుధవారం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మండల పరిషత్ అధ్యక్షులు కుమారి దర్శిగుంట శశిరేఖ ప్రారంభించారు. అనంతరం మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, కు ఆర్థిక సంవత్సరానికి గాను పంచాయతీ నిధుల వినియోగం రాబడి అభివృద్ధి ప్రణాళికలకు తీసుకోవలసిన సూచనలు సలహాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ ఆర్ డి అబ్జర్వర్ మరియు ఫ్యాకల్టీ ప్రసాద్ జిల్లా ట్రైనర్ శివ, లైన్ డిపార్ట్మెంట్ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు.




## శ్రీకాళహస్తి మునిసిపాలిటీలో ఎం.కృష్ణయ్య సేవలు ఎనలేనివి

**శ్రీకాళహస్తి పెన్ పవర్, జూలై 9:**

శ్రీకాళహస్తి మునిసిపాలిటీలో గత 45 సంవత్సరాలుగా ఇంజనీరింగ్ శాఖలో విధులు వహిస్తున్న ఎం కృష్ణయ్య పదవి విరమణ పొందారు బుధవారం ఆయనకు మునిసిపల్ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు ఈ సందర్భంగా ఫిట్టర్ సుబ్రహ్మణ్యం రెడ్డి మాట్లాడుతూ కాళహస్తి మునిసిపాలిటీ ఇంజనీరింగ్ శాఖలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది. పట్టణంలోని 35 వార్డుల్లో నివాసం ఉంటున్న ప్రజలకు రక్షిత త్రాగునీరు అందించడం జరుగుతుందని. అందులో మాలో ఒక్కటిగా ఐదు సంవత్సరాలు విధులు నిర్వహిస్తూ. నేడు పదవి విరమణ పొందుతున్న ఎం కృష్ణయ్య సేవలు మరువలేనివి అని ఆయన కొనియాడారు. సందర్భముగా కృష్ణయ్య దంపతులకు శాలువా కప్పి గజ మాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమములో అధికారులు సిబ్బంది . ఎలక్ట్రిషన్ సుధాకరయ్య ట్విట్టర్ సుబ్రహ్మణ్యం రెడ్డి, ట్విట్టర్ ముని కుమార్, సుబ్రహ్మణ్యం సుబ్బు, రాము, బలరాం వెంకట ముని షేక్



మహమ్మద్ గౌస్, వెంకట ముని, మేళగారం వెంకట మునిరెడ్డి, శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ స్థాపకులు. మల్లెపాకం కృష్ణారెడ్డి, ముప్పేటి ముని రెడ్డి, భాస్కర్, జాకిర్, ఇంజనీరింగ్ సిబ్బంది మరియు మహిళా సిబ్బంది కృష్ణయ్య. దంపతులకు వీడ్కోలు పలికారు.

## టెక్నాలజీ సాయంతో సకాలంలో శ్రీవారి దర్శనం అయ్యేలా చర్యలు

### - టిటిడి ఈవో శ్రీ జె. శ్యామలరావు



**తిరుపతి/ పెన్ పవర్/జూలై 09**

కలియుగ దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థం విచ్చేసే భక్తులకు టెక్నాలజీ సాయంతో నిర్దేశించిన సమయానికి దర్శనం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు టిటిడి ఈవో శ్రీ జె. శ్యామల రావు సూచించారు. టిటిడి కార్యనిర్వాహణాధికారి సమావేశ మందిరంలో అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి మంగళవారం టిసిఎస్ ప్రతినిధులు, టిటిడి ఐటీ అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, శ్రీవారి దర్శనానికి సర్వదర్శనం, సమయ నిర్దేశిత సర్వదర్శనం (ఎస్.ఎస్.డి), ప్రత్యేక ప్రవేశ దర్శనం (ఎస్.ఈ.డి), దివ్యదర్శనం తదితర మార్గాల ద్వారా తిరుమలకు భక్తులు వస్తుంటారని, సదరు భక్తులకు టెక్నాలజీ సాయంతో సకాలంలో దర్శనం చేయించడంపై తగు చర్యలు తీసుకోవాలని వారిని కోరారు. భక్తులు శ్రీవారి దర్శనానికి క్యూలైన్లలో చేరినప్పటి నుండి దర్శనం అయ్యే వరకు టెక్నాలజీని ఉపయోగించి శ్రీవారి దర్శనం సులభతరం చేయించే అంశానికి సంబంధించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అంశంపై నిర్దిష్ట నిర్ణయానికి వచ్చేందుకు టిసిఎస్ ప్రతినిధులు, టిటిడి ఐటీ విభాగంతో కూడిన ప్రతినిధులు తరచూ సమావేశాలు నిర్వహించి ప్రణాళికబద్ధంగా చర్యలు చేపట్టాలని కోరారు. టిటిడిలో ఇప్పటి వరకు టిటిడి సిబ్బందితో భక్తులను ధృవీకరించడం జరుగుతోందని, సాంకేతిక రంగంలో వేగంగా మారుతున్న మార్పులకు అనుగుణంగా క్యూఆర్ కోడ్, ముఖ గుర్తింపు పద్ధతి ద్వారా భక్తులను ధృవీకరించి మరింత సమయాన్ని ఆదా చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఈవో కోరారు. అదే విధంగా శ్రీవారి దర్శనానికి భక్తులకు కేటాయించిన సమయానికి రాకపోవడం మూలంగా మరింత ఆలస్యం అవుతోందని, భక్తులను నిర్దేశించిన సమయానికి వారికి కేటాయించిన ప్రాంతానికి వచ్చేలా భక్తులకు అవగాహన కల్పించాలని సూచించారు. తద్వారా మరింత సమయం ఆదా కావడమే కాక, భక్తులకు సంతృప్తికరమైన శ్రీవారి దర్శనం చేయించవచ్చని అధికారులకు సూచించారు. అంతకుముందు, భక్తులు క్యూలైన్లలో ప్రవేశించినప్పటి నుండి కంపార్ట్మెంట్లలో ఎంత సేపు ఉంటున్నారు, క్యూలైన్లలో భక్తులు చేరినప్పటి నుండి శ్రీవారి దర్శనానికి ఎంత సమయం అవుతోంది, అనంతరం ఆలయం నుండి వెలుపలికి రావడానికి ఎంత సమయం పడుతోంది, సమయ నిర్దేశిత సర్వదర్శనం ( ఎస్.ఎస్.డి), ప్రత్యేక ప్రవేశ దర్శనం (ఎస్.ఈ.డి), దివ్యదర్శనం, ఆర్జిత సేవలకు భక్తులు దర్శనం కోసం వేచియున్న సమయాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా టిసిఎస్ ప్రతినిధులు వివరించారు. ఈ సమావేశంలో టిటిడి ఐటీ విభాగం జీఎం శ్రీ శేషా రెడ్డి, ఏజీఎం శ్రీ వేంకటేశ్వర చౌదరి తదితర అధికారులు పాల్గొన్నారు.

## పంచాయితీ పురోగతి సూచిక పై శిక్షణ కార్యక్రమం








**కావలి పెన్ పవర్ – ( ఆర్సీ ఇంచార్జ్) జులై 9**

పంచాయితీ పురోగతి సూచిక వర్షన్ 2.0 పై మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి ఆధ్వర్యంలో బుధవారం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి మాట్లాడుతూ ఈనెల 5వ తేదీ జిల్లా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అందులో భాగంగానే ప్రతి మండలంలో కూడా ఈనెల తొమ్మిదవ తేదీ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఆర్థిక సంవత్సరానికి గాను పంచాయతీ నిధుల వినియోగం రాబడి అభివృద్ధి ప్రణాళికాలకు తీసుకోవలసిన సూచనలు సలహాలపై నెల్లూరులో ట్రైనింగ్ పొందిన కావలి మండల పంచాయతీ కార్యదర్శి కె రామకృష్ణ శిక్షణ, మరియు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు జంపాని రాఘవులు, ఇన్చార్జ్ ఈవోపీఆర్డి ఎస్కే అబ్దుల్ సమద్, అంగన్వాడి సూపర్వైజర్లు కృపమ్మ, విజయలక్ష్మి ,మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ బ్రాంచ్ నందు సాంఘిక భావ సభ నిరసన కార్యక్రమం



**రేణిగుంట/పెన్ పవర్/జూలై 09**

ఆల్ ఇండియా రైల్వే రిటైర్డ్ మెన్స్ ఫెడరేషన్ ఏఐఆర్ఆర్ఎఫ్ మరియు నేషనల్ కో–ఆర్డినేషన్ ఆఫ్ పెన్షనర్స్ అసోసియేషన్స్ ఎన్ సి సి పి ఏ ఇచ్చిన సమ్మె పిలుపుకు ప్రతిస్పందనగా బుధవారం రేణిగుంట రైల్వే రిటైర్డ్ మెన్స్ ఫెడరేషన్ అనుబంధ సంస్థ అయిన రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ బ్రాంచ్ నందు సంఘీభావ సభ మరియు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పార్లమెంటులో మరియు రాజ్యసభలో ప్రవేశపెట్టిన ఫైనాన్స్ బిల్లు పెన్షన్ నియమ నిబంధనలను మారుస్తూ చేపట్టిన బిల్లును ఉపసంహరించుకోవాలి. ఎందుకంటే ఎనిమిదవ పే కమిషన్ అమలు జరిపిన తర్వాత రిటైర్ అయిన వాళ్ళకి మాత్రమే ఎనిమిదవ పే కమిషన్ బెనిఫిట్స్ ఉంటాయని పాత పెన్షన్ దారులకు ఎటువంటి లాభాలు ఉండకుండ ఫైనాన్స్ బిల్లులో సవరణలు చేశారు. నూతన పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, 8వ కేంద్ర వేతన సంఘం అధికారులు దానికి సంబంధించిన నోటిఫికేషన్ వెంటనే ఇవ్వాలని, నియమన నిబంధనలను తెలియజేయాలని, గతంలో 18 నెలలకు రావలసిన డి ఎ అరియర్స్ ను చెల్లించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ చైర్మన్ శ్రీ అసన్ సాహెబ్, బ్రాంచి సెక్రటరీ శ్రీ జి జయంత్ కుమార్,శ్రీ అప్పారెడ్డి, రవి విజయ కుమార్, సి .జి. మూర్తి, ఆర్.జ్ఞానశేఖర్, ఆర్ కోదండరామయ్య, ఎస్ కే ఇబ్రాహీం, వి రామమూర్తి, యం వెంకట రమణ, అబ్దుల్ సలీం, శ్రీ రతన్ రాజు, జి వెంకటేశ్వర్లు, రవీంద్రన్, జయశీలన్, తిమ్మా రెడ్డి, షరీఫ్, శేషాద్రి, జీవా మొదలగు పాల్గొన్నారు.

## సార్వత్రిక కార్మిక సమ్మె 'సూపర్ సక్సెస్'

### కదం తొక్కిన కార్మిక దండు




**శ్రీకాళహస్తి పెన్ పవర్, జూలై 9**

మోడీ అమలు చేస్తున్న కార్మిక, కర్షక చట్టాలకు వ్యతిరేకంగా శ్రీకాళహస్తిలో బుధవారం కార్మిక సంఘాలు చేపట్టిన సార్వత్రిక కార్మిక సమ్మె సూపర్ సక్సెస్ అయ్యింది. సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్టీయూ అనుబంధ సంఘాల నుంచి వందలాదిమంది కార్మికులు, కర్షకులు రోడ్లపైకి వచ్చి మోడీకి వ్యతిరేకంగా నినదించారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలంటూ కదం తొక్కారు. స్థానిక పంచాయతీ రాజ్ అతిథి గృహం నుంచి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ సర్కిల్ వరకు కొనసాగి ముగిసింది. మోడీ పాలనలో కార్మిక, కర్షక వర్గం పెను ప్రమాదంలో పడిందని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ.బాలసుబ్రమణ్యం, ఏఐటీయూసీ జిల్లా నాయకులు మురళీ, ఐఎఫ్టీయూ జిల్లా నాయకురాలు జీ.భారతి సంయుక్తంగా విమర్శించారు. కార్మికులను కట్టు బానిసలను చేసి కార్పొరేట్లకు ఊడిగం చేయించేలా నాలుగు లేబర్ కోడ్లు ఉన్నాయని ధ్వజమెత్తారు. పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించి, కనీస వేతన చట్టాలను అమలు చేయకుంటే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మోడీ పాలనకు కార్మికులు ఘోరీ కడతారని హెచ్చరించారు. సీఐటీయూ నాయకులు పెనగడం గురవయ్య, గంధం మణి, వెంకటేష్, వేణు, రేవతి, భారతి, వాణి, రాపూరు సుబ్రమణ్యం, ఏఐటీయూసీ నాయకులు మల్లికార్జున్, కార్తీక్, జనమాల గురవయ్య, కత్తి రవి, ఐఎఫ్టీయూ నాయకులు జాకీర్త, ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు సంక్రాంతి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముక్కంటి క్షేత్రంలో ఇదేం గోరం..!

### కాశీ విశ్వనాధ ఆలయంలో అపచారం...!

### పూజారి బదులు తనయుడిచే అభిషేకం.!

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, జులై 9**

శ్రీకాళహస్తీశ్వరాలయం వద్ద భిక్షాల గాలిగోపురం సమీపంలోని కాశీ విశ్వనాథ ఆలయంలో మంగళవారం అపచారం చోటు చేసుకుంది. ఈ ఆలయంలో పూజారిగా వ్యవహరిస్తున్న వ్యక్తి బదులు ఆయన తనయుడు అభిషేక తంతు నిర్వహించారు. కనీసం మంత్రాలు కూడా రాని వ్యక్తి అభిషేకం చేయడంపై భక్తులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పైగా ఆలయంలో ఆ సమయంలో విధులు నిర్వహించాల్సిన పూజారి డుమ్మా కొట్టి తన తనయుడు చేత అభిషేకం చేయించడంపై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. శ్రీకాళహస్తీశ్వరాలయం వద్ద భిక్షాల గాలిపోపురం వద్ద కాశీ విశ్వనాథ స్వామి ఆలయం ఉంది. ఈ ఆలయంలో శివలింగం ఎంతో విశిష్టిత కలిగింది. స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు ముందు ఇక్కడ విశ్వనాథ స్వామిని దర్శించుకున్న తర్వాతే ఆలయానికి వెళుతుంటారు. ఉదయం, సాయంత్రం విశేష పూజలు నిర్వహిస్తుంటారు. మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు స్వామివారికి ప్రదోషకాలంలో అభిషేకాలు నిర్వహించాల్సి ఉంటుంది. ఈ అభిషేకానికి అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు. అయితే మంగళవారం సాయంత్రం ఆ సమయంలో విధుల్లో ఉండి కార్యక్రమం నిర్వహించాల్సిన పూజారి విధులకు డుమ్మాకొట్టి కనీసం మంత్రాలు కూడా పటించలేని తన తనయుడును పంపి కార్యక్రమం నిర్వహించేశారు. దీనిపై భక్తులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కనీసం వేదమంత్రాల కూడా పలకని వ్యక్తి చేతుల మీదుగా స్వామి వారికి ఎలా అభిషేకాలు నిర్వహిస్తారంటూ ప్రశ్నించడం జరిగింది. విధులకు డుమ్మా కొట్టడమే కాకుండా ఓనమాలు కూడా రాని పుత్రరత్నం చేత అభిషేకం చేయించడంపై అధికారులను విచారించి చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.అలాగే సదరు పూజారి కాశి విశ్వనాధ ఆలయంలో పనిచేసే మహిళా స్విపర్లను అసభ్య పదజాలంతో మాట్లాడుతూ ఉంటారని కుడా భక్తులు అంటున్నారు.

